# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప బుధవారం 29 నవంబర్ 2023


## ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాలి




**- పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండేటట్లు చూడాలి**

**- ఎస్పీ కృష్ణారావు - కలెక్టర్ గిరీష పీఎస్**

రాయచోటి, నవంబరు 28, ప్రభాతవార్త: ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సెక్టోరియల్ అధికారులకు సూచించారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని నారాయణ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టోరల్ ఆఫీసర్లు మరియు పోలీసు సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు శిక్షణా కార్యక్రమం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సంఘటనలు, బైండోవర్ వివరాలను గుర్తించి ఈసారి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

## ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్(సఖి). ఒకే చోట అనేక సేవలు.

ఎస్.కవిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారు కడప నగరం రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను(సఖి) విజిట్ చేయడం జరిగినది. ఆపదలో ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి. ఒకే చోట అనేక సేవలు కలవు. రిజిస్టర్స్ ను పరిశీలించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్లో అత్యవసర స్పందన, చట్టపరమైన సలహాలు, పోలీస్ సహాయం ,మానసిక సలహాలు, వీడియో కాన్ఫరెన్స్, వైద్య సహాయం ,తాత్కాలిక ఆశ్రయం లాంటి సేవలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎట్టకేలకు టెండర్లు



**రాజంపేట మున్సిపాలిటీలో 30.12 కోట్ల వ్యయంతో అమృత్ నిధులతో పైపులైనుకు టెండర్లు**

**మైదుకూరులోనూ 3.96 కోట్లతో టెండర్లు**

రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ చిన్న, పెద్ద పట్టణాలకు, నగరాలకు మంచినీటి వ్యవస్థ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్న విధంగానే రాజంపేటలో 50 ఏళ్ల నాటి పైపులైను వ్యవస్థకు మోక్షం కలిగింది. రాజంపేట మున్సిపాలిటీలో నీటి సరఫరా పైపులైన్లు సమూలంగా మార్చి కొత్త పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు పట్టణ పరిధిలోని అన్ని ఇళ్లకు ప్రస్తుత కుళాయి కనెక్షన్‌లు తొలగించి మరింత ఎక్కువ నీరు వచ్చేలా కనెక్షన్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు 30.12 కోట్ల వ్యయంతో పైపులైను వ్యవస్థ ఏర్పాటుకు టెండర్లు పిలుస్తూ మంగళవారం ప్రజా ఆరోగ్యశాఖ అనంతపురం రీజియన్ సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీనాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు టెండర్లు దాఖలు చేసేందుకు డిసెంబరు 13న చివరి తేదిగా నిర్ణయించారు. ఇకపోతే మంచినీటి పైపులైను వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి వివరాల్లోకి వెళితే 50 ఏళ్ల క్రితం పంచాయతి హయాంలో మున్సిపాలిటిలో 2 ఇంచె పైపులైన్లను ఏర్పాటు చేశారు. తాజాగా అమృత్ నిధులతో 4 ఇంచె(100 ఎంఎం) పైపులైను వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. చెయ్యేరు నది నుంచి వస్తున్న నీటిని పట్టణ పరిధిలోని ప్రాంతాలకు సరఫరా చేసేందుకు 110 ఎంఎం పైపులతో పాటు అవసరమైనచోట 280 ఎంఎం, 300 ఎంఎం, హెచ్‌డిపిఇ, డిఐ పైపులను కూడా ఏర్పాటు చేస్తారం. రాజంపేట మున్సిపాలిటి 7.7 కిలోమీటర్ల దూరం విస్తరించి ఉంది. మున్సిపల్ అధికారులు కొత్తపైపులైను వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు పట్టణాన్ని 4 జోన్‌లుగా విభజించారు. ప్రస్తుతం పట్టణంలో మున్సిపల్ పార్కు వద్ద 2 ట్యాంకులు, ఆర్‌డిఒ కార్యాలయం, మన్నూరు, రామ్‌నగర్ కలిపి 5 ట్యాంకులు ఉన్నాయి. తాజాగా అమృత్ పథకం ద్వారా 800 కెఎల్ సామర్థ్యం కలిగిన ఇఎల్‌ఎస్‌ఆర్ ప్లాంట్లను జోన్-2లో నిర్మిస్తారు. రాజంపేట పట్టణంలో కొత్తపైపులైను 77309 మీటర్ల పొడవున ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో 83.27 కుళాయి కనెక్షన్‌లు ఉన్నాయి. వీరందరికి 110 ఎంఎం పైపులు ఏర్పాటు చేసి కొత్త కనెక్షన్‌లను అమృత్ పథకం ద్వారా టెండర్లలో పనులు చేజిక్కించుకునే గుత్తేదారు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కొత్త ట్యాంకు నిర్మాణానికే 1.80 కోట్లు కేటాయించారు. కొత్త పైపులైనుకు 17.79 కోట్లు కేటాయించారు. అన్నమయ్య ప్రాజెక్టులో కొత్త పంపుసెట్ ఏర్పాటుకు 1.39 కోట్లు కేటాయించారు. అమృత్ పథకం ద్వారా రాజంపేట మున్సిపాలిటీలో పాత పైపులైను వ్యవస్థకు చరమగీతం పాడి కొత్త నెట్‌వర్క్ ఏర్పాటు చేయడంపై ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత అతిపెద్ద పైపులైను వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరై ప్రభుత్వం 30.12 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచినందుకు సంతోషంగా ఉందని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అన్నారు.

### మైదుకూరు మున్సిపాలిటీకి 3.96 కోట్లతో టెండర్లు

మైదుకూరు మున్సిపాలిటీలో నీటి సరఫరా ఏర్పాటుకు 3.96 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. డిసెంబరు 10 లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. మరోవైపు మైదుకూరు మున్సిపాలిటీలో అంతర్గత సిసిడ్రైన్ల వ్యవస్థ ఏర్పాటుకు 6.68 కోట్లతోను, ఎర్రచెరువు ట్యాంకు వెంట కెసి కెనాల్ పక్కనే పచ్చదనం ఏర్పాటు చేసేందుకు 2.30 కోట్ల వ్యయంతో టెండర్లు పిలుస్తూ అనంతపురం ప్రజా ఆరోగ్యశాఖ ఎస్ఇ శ్రీనాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.



## మేనిఫెస్టోలోని హామీలు వంద శాతం అమలుచేసిన ఘనత సీఎం జగన్‌దే

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, నవంబరు 28 ప్రభాతవార్తః నూతన సంస్కరణలతో ముందుకు వెలుతున్న ప్రజా పక్షపాతి రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని తలపుల పంచాయతీ మేకలవడ్డిపల్లె, సాములవారిపల్లె, వరగంరెడ్డిగారిపల్లెలో విస్తతంగా పర్యటించారు. ఈసందర్భంగా ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చదివి వినిపించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చినహామీలలో వంద శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు యధావిధిగా రావాలంటే వచ్చే ఎన్నికల్లోను జగనన్నను సీఎంగా గెలిపించుకోవాలన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలు గమనించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ ఏటి. రత్నశేఖర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ షఫీ, సర్పంచి శిరీషా, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటరమణనాయుడు, తలపుల మాజీ సర్పంచి మస్తాన్, తిమ్మయ్య, ఇతర నాయకులు చక్రపాణిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సురేంద్రనాయుడు, పంచాయతీరాజ్ అధ్యక్షులు డాక్టర్ షేక్, హబీబ్‌బాషా, విద్యార్థి సంఘ నాయకులు చక్రధర్, ఈవోపీఆర్డీ, ఐకేపీ రెవెన్యూ అధికారులు, ఎంపీడీఓ సిబ్బంది తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు :ఎమ్మెల్యే డాక్టర్ సుధ




బద్వేలుఅర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పూసలవాడ సచివాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి , జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ సుధతో పాటు పలువురు మాట్లాడుతూ వైసీపీ అంటేనే అభివృద్ధి అని ప్రజలు చర్చించుకునే స్థాయికి పార్టీ వెళ్లిందని, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా జగన్ ఆశయం నెరవేరడంతో పాటు ప్రతి ఇంటి వద్దకే సేవలందిస్తుండడంతో నానాటికి పార్టీకి ప్రజాధరణ పెరగడం శుభపరిణామమన్నారు. ఈ ప్రజాధరణ ఇలాగే ఉంటూ వచ్చే ఎన్నికలలో సైతం వైసీపీకి ఓటు వేసి జగనన్నపై మనకున్న అభిమానాన్ని చూపాలన్నారు. ఏ ప్రభుత్వం ఇవ్వలేని హామి లు ఇవ్వడంతో పాటు ఇచ్చిన వాటికంటే ఎక్కువ హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాల స్వామి , స్టేట్ నాయకులు అల్లాబకాష్ సాయిక్రిష్ణ, వైసీపీ నాయకులు తోట నాగేశ్వరరావు, మౌలాలి, ఓబులరెడ్డి, డాక్టర్ శ్రీను, వార్డు కౌన్సిలర్లు రెడ్డెమ్మ, సత్యనారాయణ, వెంకట క్రిష్ణ, చరణ్ , బ్రహ్మయ్య, బాబు, సింగమాల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

## జగన్ను మళ్లీ సీఎం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- ఎమ్మెల్యే రవిరెడ్డి**



3 లో

పెండ్లిమర్రి, నవంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీలో జగన్ ఏపీకి సీఎంగా ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే నవాజ్‌బాషా**



మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : ప్రజాసంక్షేమమే ప్రభుత్వం ద్యేయంగా పనిచేయడం జరుగుతందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. మంగళవారం నరూరల్ మండలంలోని సిటిఎం-2 సచివాలయపరిధిలోని రేగంటివారిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకువెళ్ళి లబ్దిదారులకు పథకాల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గడప గడపలో ప్రజల సమస్యలను స్వీకరించి ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సర్పంచ్ బండ్లపల్లె ఈశ్వరమ్మ, అన్నమయ్యజిల్లా గాండ్లసంఘం జిల్లా అధ్యక్షులు బండ్లపల్లె వెంకటరమణ, సీనియర్ నాయకులు బండ్లపల్లె అక్కులప్పలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం బసినికొండ సచివాలయంలో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహంచారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## తంబళ్లపల్లెలోతెదేపా జెండారెపరెపలాడిద్దాం..

**- మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్**



4 లో

## విద్యుత్ ఉపకేంద్రాలను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్

**- హాజరైన కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**



గాలివీడు, నవంబర్ 28(ప్రభాతవార్త): తాడేపల్లి క్యాంపు కార్యఆలయం నుండి అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ద్వారా గాలివీడు, టి.సుండుపల్లె మండలాలలోరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన రెండు 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రాలు, సంబంధిత లైన్లను వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గాలివీడులో రూ.28.44 కోట్లఉ, టి.సుండుపల్లెలో రూ.28.35 కోట్ల వ్యయంతో నూతనంగా 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం మరియు సంబంధిత లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గాలివీడులో నూతనంగా నిర్మించిన 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్‌రెడ్డి జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, రాయచోటి ఆర్డీఓ రంగస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలివీడు, టి.సుండుపల్లి ప్రాంతాలలో అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ గృహరంగం అవసరాలు తీర్చుటకు ఈ 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించడం జరిగిందన్నారు. గాలివీడు విద్యుత్ ఉపకేంద్రం ద్వారా గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాలు, టి.సుండుపల్లె విద్యుత్ ఉపకేంద్రం ద్వారా సుండుపల్లె, సంబేపల్లె, వీరబల్లి మండలంలోని కొన్ని ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే ఈ విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా వ్యవసాయ రంగానికి పగటిపూట తొమ్మిది గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడంతో పాటు గృహ, ఇతర రంగములకు మెరుగైన విద్యుత్ అందుతుందన్నారు. అంతగాక లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తద్వారా విద్యుత్ ప్రసార నష్టములు, అంతరాయాలు తగ్గుతాయన్నారు. ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం అనంతరం ఉపకేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన గాలివీడు, సుండుపల్లె 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవం శిలాఫలకాలను జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైకాపా మండల కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి, సీనియర్ మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహియుద్దీన్, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, సర్పంచ్ దీప్తి, విద్యుత్ శాఖ ఎస్ఈ బాలురాజేంద్ర, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈఈ అచ్యుతరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సోలార్ పవర్ డీఈఈ శివశంకర్‌నాయుడు, తహసీల్దార్ దైవాదీనం, ఎంపీడీఓ శేఖర్‌నాయక్, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీల అభివద్ధి తెదేపాతోనే సాధ్యం

**రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్**



పీలేరు, నవంబరు 28 ప్రభాతవార్తః అన్నమయ్య జిల్లా కలికిరి బీసీల సబ్‌ప్లాన్ నిధులు 75760 కోట్లు నిధులు పక్కదారి పట్టించి బీసీల ఓట్లు అడిగే హక్కు కోల్పోయారని తెదేపా రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీసీలకు రావాల్సిన రాజ్యాంగ పదవులు హక్కులు తుంగలో తొక్కి తన సామాజిక వర్గాన్ని కట్టబెట్టి నిదులు, విదులు లేనికార్పరేషన్‌ఛైర్మన్‌పదవులుఇచ్చి ఉత్సవవిగ్రహాల్లా కూర్చోబెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

చిన్నమండెం, నవంబర్ 28(ప్రభాతవార్త): మండలంలోని దేవగుడిపల్లె గ్రామంజల్లావాండ్ల పల్లి వద్ద 3 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బోనమల గ్రామం నాగూరువాండ్ల పల్లెకు చెందిన మారంరెడ్డి వెంకటరమణారెడ్డి(55) మంగళవారం మృతిచెందారు. ఇతను బారికేడ్లను ఢీకొని గాయాలు కాగా తిరుపతికి తరలించారు. అక్కడ నుంచి బెంగళూరుకు తీసుకెళ్లిన కుటుంబసభ్యులు ఆసుపత్రి వర్గాలు చేర్చుకోకపోవడంతో వెనక్కివచ్చారు. మంగళవారం ఉదయం వెంకటరమణారెడ్డి మృతిచెందాడు. అతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




రాయచోటి రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కృష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగికి అత్యవసరంగా రక్తం అవసరం కాగా మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహ్మద్‌కు తెలిపిన వెంటనే చవ్వాకుల మదన్‌మోహన్ ద్వారా రక్తదానం చేయించి రోగికి ఇవ్వడం జరిగిందని మాజీ అధ్యక్షులు లయన్ షేక్ మహ్మద్ తెలిపారు. అనంతరం రక్తదాత చవ్వాకుల మదన్‌మోహన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి రక్తం అవసరం కాగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు నన్ను సంప్రదించడారని వెంటనే తన వంతుగా రక్తదానం చేశానన్నారు. ప్రతి ఒక్క ఆరోగ్య వంతులు ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లయన్ వి.హరీష్ చంద్ర, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కరాజుపల్లెలో



## వై నీడ్స్ జగన్ కోలాహలం..

తంబళ్లపల్లె, నవంబరు 28, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కుక్కరాజుపల్లె సచివాలయంలో జరిగిన వై నీడ్స్ జగన్ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాహలం సృష్టించారు. సచివాలయంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కుక్కరాజుపల్లి, రెడ్డికోట పంచాయతీలకు చెందిన వందలాదిగా మహిళలు పాల్గొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధితో పాటు సంక్షేమం దీనికి తోడు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేసిన చారిత్రాత్మక అభివృద్ధిని ప్రశంసలతో కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్ రెండు పంచాయతీలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డు ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచులు రామరాజు, నారాయణ, శంకర్ నాయక్, అరుణ, బాబురెడ్డి, ఎంపీటీసీ



పద్మనాభరెడ్డి, ఏపీవో అంజనప్ప, సంఘమిత్ర సోమశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పూలేకి నివాళి అర్పించిన అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: బీసీల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే మంగళవారం 113 వర్ధంతి సందర్భంగా పాత బస్టాండు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెదేపా మాజీ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఆయన ఎంతో సేవలు అందించారని

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

## - కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు పూలే గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, కౌన్సిలర్లు చంద్రశేఖర్, కసిరెడ్డి వెంకట కృష్ణ, నరసింహారెడ్డి, షబ్బీర్, ఫయాజ్ అహ్మద్ గౌస్ ఖాన్, నాయకులు దివాన్ చంద్రశేఖర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నా బిడ్డ మృతిపై న్యాయం చేయండి : రవికుమార్ తల్లి రోదన

### - పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా- ఎస్పై సూచనలతో విరమణ



తంబళ్లపల్లె, నవంబరు 28, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ ఏటిగడ్డపల్లికి చెందిన రవికుమార్ ఆదివారం రాత్రి అనుమానాస్పస్థితితో మృతి చెందిన సంఘటన మండలంలో సంచలనం రేకెత్తించింది. రవికుమార్ మృతదేహానికి ఆలస్యంగా మంగళవారం మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ తల్లి పాపులమ్మ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తమ బిడ్డ చావకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టి తమకు న్యాయం చేయాలని చేతికి వచ్చిన కొడుకు మృతి పట్ల మాకు దిక్కెవరి మృతుడి తల్లి బోరున విలపించారు. ఎస్పై లోకేష్ మృతి పట్ల నివేదికలు రాగానే చర్యలు తీసుకొని న్యాయం చేస్తానని తెలపడంతో వారు ఆందోళన విరమించారు. రవికుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు బయటకు తీస్తామని పోలీసులు తెలిపారు.

# తప్పులు లేని జాబితా రూపొందించాలి



దువ్వూరు, నవంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని బీఎల్‌ఓలు తమ ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని మైదుకూరు రిటర్నింగ్ అధికారి కౌసర్ భాను అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో పోలింగ్ కేంద్రాలకు సంబంధించి బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాపై ఎక్కువ పరిశీలన చేస్తోందని అందువల్ల పోలింగ్ బూతుస్థాయిలోని బీఎల్‌ఓలు ఓటర్ల జాబితా సక్రమంగా నిర్వహించాలని చేర్పులు, మార్పులు, అడ్రస్‌లు, మరణించిన వారి పేర్లు తొలగించే విషయంలో ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. ఓటర్ల జాబితా తప్పులు లేకుండా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దారు రమాకుమారి, మండలంలోని బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలందరికీ సంక్షేమ పథకాలు



దువ్వూరు, నవంబరు 28, ప్రభాతవార్త: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత గల పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డిలు అన్నారు. మంగళవారం కృష్ణంపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఎనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణంపల్లె పంచాయతీకి జగనన్న అమలు చేస్తున్న పథకాలకు సుమారు రూ.30కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారన్నారు. వివిధ పథకాల ద్వారా మహిళల ఖాతాలో నగదు జమ అవుతోందన్నారు. సీఎంను తిరిగి ఆశీర్వదించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వైకాపా జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గృహ సారథుల కన్వీనర్ శంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి..



రామాపురం, నవంబరు 28, ప్రభాతవార్త: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి భయ్యారెడ్డి గారిపల్లె పంచాయతీలో విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను మంగళవారం ఎంపీడీవో హైదర్ వల్లీ ఆయా గ్రామాల సర్పంచులు నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రజలతో ఆయా గ్రామాల్లో ప్రతిజ్ఞ చేయించారు. గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద కుటుంబాల వారు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నలుగుట్టపల్లె సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో హైదర్‌వల్లీ, ఏవో నాగమణి, ఈఓపీఆర్డీ ఉషారాణి, ఏవో నాగమణి, వైద్యాధికారి వినయ్‌కుమార్, సీహెచ్‌వో అలేజర్, ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సీవీ సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, గ్యాస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కృషితో కేసీ కెనాల్‌కు నీరు



జమ్మలమడుగు, నవంబరు 28, ప్రభాతవార్త: గత కొద్ది రోజులుగా వర్షాలు లేక రైతులు పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నంద్యాల జిల్లా కలెక్టరుతో మాట్లాడి లింగందిన్నె గ్రామం వద్ద ఉన్న కేసీ కెనాల్ లాక్ నంబరు 27 వద్ద మూడు తూముల నుంచి నీటిని విడుదల చేయించారు. ఈ నీరు సుద్దపల్లె, ఆర్.జంబులదిన్నె, పెద్దముడియం, జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు, గొట్లూరు తదితర గ్రామాలకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ నీళ్లు రావడంతో రైతులు అడిగిన వెంటనే నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యేకి పెద్దముడియం మండలానికి చెందిన రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ, గృహ రంగం అవసరాలు తీర్చనున్న విద్యుత్తు ఉపకేంద్రాలు

### - వ్యవసాయ రంగానికి 9గంటలు నాణ్యమైన నిరంతర విద్యుత్తు
### - జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, నవంబరు 28, ప్రభాతవార్త: వ్యవసాయ మరియు గృహ రంగం అవసరాలు తీర్చడంతో పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరాతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు 132.33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గాలివీడు మరియు టి.సుండుపల్లె మండలాలలో నూతనంగా నిర్మించిన రెండు 132.33 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాలు మరియు సంబంధిత లైన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గాలివీడులో నూతనంగా నిర్మించిన 132.33 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తద్వారా కలిగే ప్రయోజనాలు, ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్‌ఈ బాబు, రాజేంద్ర, ఈఈ చంద్రశేఖర్, డీఈఈ అచ్యుతరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సోలార్ పవర్ డీఈఈ శివశంకర్ నాయుడు, తహసీల్దార్ దైవాదీనం, ఎంపీడీవో శేఖర్ నాయక్, విద్యుత్తు శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల విద్య కోసం పాటు పడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే



కడప కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలే మహిళల విద్య కోసం పాటుపడిన మహానుభావుడని మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు తిప్పిరెడ్డిపల్లె నాగేశ్వరరావు కోరారు. మంగళవారం కడప జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కేశవులు, జిల్లా సలహాదారులు మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా సెక్రటరీ రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబవరం లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శులు సుబ్బరాయుడు, నాగభూషణం, చంద్ర, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయకుంట శివాలయంలో ప్రత్యేక పూజలు



కడప కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త: కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా శ్రీసాయి యువజన సేవా సంఘం ఛైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కడప ఎన్జీవో కాలనీలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన పురాతన మృత్యుంజయకుంటలోని శివాలయంలో ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొందుతూ ప్రజలందరూ కార్తీక మాసంలో ఉపవాస దీక్షతో ఆ పరమేశ్వరుని పూజించి స్వామి వారి ఆశీస్సులు పొంది స్వామి కృపకు పాత్రులు కావాలని కోరుతూ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంవీ కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, అశోక్‌కుమార్, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ



## జ్యోతిరావు పూలే వర్ధంతి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 28, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహిళా సాధికారత సాధించేందుకు సామాజిక అసమానతలు రూపుమాపేందుకు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నెలూరు శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, ఆర్‌ఎస్‌వైఎఫ్ నగర నాయకులు సాయి, పవన్, సందీప్, మణిశంకర్, ఓబులేసు, సింహాద్రి, అశోక్‌కుమార్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



### కలికిరిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

కలికిరి, నవంబరు 28, ప్రభాతవార్త: కలికిరి క్రాస్ 4రోడ్ల కూడలిలో మేడికుర్తి మాజీ ఎంపీటీసీ బి.జనార్ధనగౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జనార్ధన్‌గౌడ్ మాట్లాడుతూ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మనందరి అదృష్టమన్నారు. . ఈ కార్యక్రమంలో కలికిరి మండలం కురభ సంఘం అధ్యక్షులువినాయకంలక్షుమయ్య, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, భాస్కర్, రెడ్డిశేఖర్, మురళీ, చంద్ర, పలువురు పాల్గొన్నారు.

### ఘనంగా పూలే 133వ వర్ధంతి వేడుకలు

కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: పూలే 133వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు ఆధ్వర్యంలో పూలే కాంస్య విగ్రహానికి పూలతో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

### చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 28, ప్రభాతవార్త: చెక్‌బౌన్స్ కేసులో తిరుపతి జగన్నాథం అనే వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష విధించినట్లు న్యాయవాది బాలాజీరెడ్డి తెలిపారు. తిరపతి జగన్నాథ అనే వ్యక్తి దస్తగిరికి 2021లో చెల్లని చెక్కు రూ.25వేలు ఇచ్చినందుకు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ మేరకు ఈకేసుకు సంబంధించి మంగళవారం లక్కిరెడ్డిపల్లె సివిల్ కోర్టులో జడ్జీ ఫైజాన్ తీర్పు ఇచ్చినట్లు న్యాయవాది తెలిపారు. శిక్షతో పాటు చెల్లని చెక్కు సంబంధించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాల్సిందిగా తీర్పులో వెల్లడైనట్లు ఆయన తెలిపారు

# యంత్రాలతో సిరిబండి నడిపే పద్ధతి దేశంలోనే లేదు



పులివెందుల, నవంబర్ 28, ప్రభాతవార్త : దేశంలో ఏ పుణ్యక్షేత్రంలో కూడా సిరిబండిని యంత్రాలతో నడిపే సాంప్రదాయదం లేదని, కలెక్టరు ఎక్కడాలేని సంప్రదాయాలను పులివెందులలో తీసుకువచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీయొద్దని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. పులివెందులలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద పాత కాంప్లెక్స్‌కు బదులు నూతన కాంప్లెక్స్ కడుతున్నప్పటి నుండి సిరిబండి వెళ్లే మార్గం వివాదాస్పదంగా మారిందని, దీని విషయం పలుసార్లు ఫిర్యాదు చేశ్యామని, కానీ ఈ రోజు కలెక్టరు విచ్చేసి ట్రయల్‌రన్ నిర్వహించారని పులివెందులలో అంకాలమ్మ దేవత సిరిబండి వెళ్లే రహదారి ఎత్తు పెంచడంతో మంగళవారం సిరిబండిని ట్రయల్‌రన్ నిర్వహించే సమయంలో ఆ బండి కిందకు దిగేటప్పుడు ఇబ్బంది పడడం జరిగిందన్నారు. అయితే అక్కడికి చేరుకున్న కలెక్టరు సిరిబండి వెనుకవైపు ట్రాక్టర్‌తో లాగుతూ బండిని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టరు విజయరామరాజు సూచించడంతో హిందువుల మనోభావాలతో ఆటలు వద్దని ఆయన ధ్వజమెత్తారు. ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజల మనోభావాలను గుర్తెరిగి రోడ్డును మళ్లీ పునర్నిర్మించాలని ఆయన కోరారు.

## సిరిబండి ట్రయల్‌రన్ పరిశీలించిన జిల్లా కలెక్టరు



పులివెందుల రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త : ప్రజల మనోభావాలు దెబ్బతీయని విధంగా చర్యలు తప్పకుండా చేపడతామని జిల్లా కలెక్టరువిజయరామరాజు అన్నారు. పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతోకలిసిమంగళవారం ఆయన పరిశీలించారు. పట్టణంలోగతకొన్ని రోజులుగా పలు వివాదాలకు నిలయంగా మారిన పాత సంతమార్కెట్‌లో ఉన్న సిరిబండి రహదారికి సంబంధించిన పనులను ఆయన చూశారు. అలాగే సిరిబండి ట్రయల్‌రన్ పరిశీలించారు. సాంప్రదాయాలను కొనసాగే విధంగా చూస్తామని కాపు సంఘం నాయకులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్‌సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, అధికారులు, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పూలేకి నివాళులర్పించిన వైకాపా నాయకులు



పులివెందుల రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త : జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వైకాపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మేలు గురించి మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ పురోభివృద్ధికి ఓటు వజ్రాయుధం



వేంపల్లె, నవంబర్ 28, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యానికి జీవనాడి ఓటు అని, అది సద్వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు, దేశ పురోభివృద్ధికి వజ్రాయుధం లాంటిదని వేంపల్లె తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నుంచి పట్టణస్థాయి వరకు మార్పు తీసుకురాగలిగే శక్తి ఓటుకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటరు డాక్టర్ ఓబుళరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన



వేంపల్లె, నవంబర్ 28, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన వైకాపా ప్రభుత్వం అందిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు పేర్కొన్నారు. పాములూరులో మంగళవారం వై ఏపీనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. అనంతరం ఆయా పథకాలతో లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ పాలన, గత ప్రభుత్వ పాలనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకువెళ్లాలంటే మాట తప్పని, మడమ తిప్పని జగన్ కావాలంటూ అన్నివర్గాల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. నాలుగున్నరేళ్ల వైకాపా పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందినట్లు వివరించారు. గతంలో చంద్రబాబు-పవన్‌కల్యాణ్ కలయికతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, మళ్లీ ఆ అన్యాయానికి తెరలేపినట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, ఏపీ హజ్‌కమిటి డైరెక్టరు మునీర్, పాములూరు సర్పంచి మధుప్రభాకర్‌రెడ్డి, అయ్యవారిపల్లె సర్పంచి లక్ష్మిపావని, కన్వీనర్లు రామగంగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి ప్రాణాంతకం కాదు



వేంపల్లె, నవంబర్ 28, ప్రభాతవార్త : క్షయవ్యాధి ప్రాణాంతకం కాదని, సంపూర్ణ చికిత్సతో మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధిని నిర్మూలించవచ్చని టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నిజాముద్దీన్ అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మంగళవారం వేంపల్లెలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పవర్ గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీబీ పేషంట్లకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధిని గుర్తించి మందులతో పాటు సరైన పౌష్టికాహాం తీసుకోవాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టరు వైద్యనాథ్, రామ్మోహన్, బాలగురప్ప, శేఖర్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బయ్య, టీబీ సూపర్‌వైరు కుమార్, లక్ష్మితేజ, ల్యాబ్ టెక్నీషియన్లు విజయదాస్, శశికళ, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.


# హక్కుల సాధనకై బీసీలు పోరాడాలి

## రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌రావు



పీలేరు, నవంబరు 28 ప్రభాతవార్తః బీసీల హక్కుల కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శంకరరావు, యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్ డిమాండు చేశారు. రాయలసీమ పర్యటనలో భాగంగా మంగళవారం పీలేరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. . బీసీ మంత్రిత్వ శాఖలో ఓబీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

## వీసీకే పార్టీ జిల్లా ప్రతినిధుల సమావేశం



పీలేరు, నవంబరు 28 ప్రభాతవార్తః వీసీకే పార్టీ జిల్లా ప్రతినిధుల సమావేశం డిసెంబరు 4న పీలేరు పట్టణంలోని బీకేఆర్ రెసిడెన్సీ నందు ఉదయం 11 గంటలకు నిర్వహించబడునని వీసీకే రాష్ట్ర సహాయ కార్యదర్శి పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వీకేసీ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో అన్నమయ్య జిల్లా లో వీసీకే పార్టీ పోటీచేయు విషయంపై రాష్ట్రంలో బహుజన వర్గాల ప్రజల పైన జరుగుతున్న దాడులపై వీసీకే పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ఈసమావేశంలో ప్రకటించడం జరుగుతుందని ఈసమావేశానికి వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్ హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు కష్ణయ్య, గురునాథ్, చౌడప్ప, వెంకటరెడ్డి, హరినాద తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీ వాహనాల వేలం పాట

పీలేరు, నవంబరు 28 ప్రభాతవార్తః స్థానిక ఎస్ఈబీ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన మూడు ద్విచక్రవాహనాలకు వేలం వేయదలిచామన్నారు. ఆసక్తిగల వారు వివరాల కోసం పీలేరు ఎస్ఈబీ స్టేషన్ నందు సంప్రదించాలని ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్ తెలిపారు.

# జగన్ను మళ్లీ సీఎం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి - ఎమ్మెల్యే రవిరెడ్డి



పెండ్లిమర్రి, నవంబరు 28, ప్రభాతవార్త: మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీలో జగన్ ఏపీకి సీఎంగా ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కావునా ప్రతి ఒక్కరూ మళ్లీ జగన్‌ను సీఎంగా గెలిపించాలని పేర్కొన్నారు. కొండూరు గ్రామ పంచాయతీలో అభివృద్ధి జరిగిందని సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయని మరింత అభివృద్ధి జరగాలంటే జగన్‌ను సీఎంగా మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి కుటుంబంలో ఎంత మేర లబ్ధి చేకూరిందో వివరించి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తెలిపి వారిని చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాలయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, నాగిరెడ్డి, తహసీల్దారు ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఈవోపీఆర్డీ, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్‌రెడ్డిని కలిసిన కలికిరి వైసీపీ యువ నేత సాయిచరణ్‌రెడ్డి



కలికిరి, నవంబరు 28, ప్రభాతవార్త: రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని మంగళవారం తిరుపతిలోని ఆయన స్వగ్రామంలో కలికిరి మండలం వైసీపీ యువనేత సాయిచరణ్‌రెడ్డి ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా కలికిరి మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తున్న యువ కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని ఎంపీని కోరడం జరిగింది. యువనేత రామ్‌చరణ్‌రెడ్డి కలికిరి మండలం ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి తనయుడు. తన తండ్రి చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని వైసీపీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. పేదలకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. మండలంలో పర్యటిస్తూ వైఎస్ఆర్‌సీపీ విజయానికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్‌రెడ్డి యువనేత సాయిచరణ్‌రెడ్డిని అభినందిస్తూ వైసీపీ యువకార్యకర్తలకు తాను అండగా ఉంటానని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సాయిచరణ్‌రెడ్డికి ఎంపీ సూచించారు.

# ఆంధ్రులకు అన్యాయం చేసిన మోదీ ప్రభుత్వం

## - కాంగ్రెస్ రాష్ట్రష కార్యదర్శి చీకటి చార్లెస్



కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: ఉమ్మడి ఏపీని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించడానికి ఆంధ్రప్రదేశ్ పునవ్యవస్తీకరణ చట్టం రూపొందించారు. ఈ బిల్లు ఉభయ సభ ఆమోదం పొంది 2014 మార్చి 31న చట్టమై 2014 జూన్ 2 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలో ఆంధ్ర హక్కు అనేక హామీలు ఇచ్చారు. గత 9ఏళ్లుగా దేశాన్ని ఏలుతున్న మోదీ బీజేపీ ప్రభుత్వం ఆ హామీలు వేటినీ అమలు చేయలేదు. ప్రత్యేక హోదా కల్పించలేదని దీంతో వ్యవసాయ రాష్ట్రమైన ఏపీ పారిశ్రామికంగా పురోగమించలేదని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఆంధ్రులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆగ్రమం వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఛైర్మన్ చిన్న కుళాయప్ప, జిల్లా మైనార్టీ వైస్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని గద్దె దించాలి



కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: పెన్షనర్లంటే లెక్క లేకుండా తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించాలని ఆంధ్రా పెన్షనర్ల పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.మునెయ్య తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా 1వ తేదీన పెన్షన్ అందేదన్నారు. 70 నుంచి 85ఏళ్ల పెన్షనర్లకు క్వాంటమా పెన్షన్‌ను మరింత పెంచాల్సింది పోయి తగ్గించి జగన్‌రెడ్డి సర్కార్ తీవ్ర మనోవేదనకు గురి చేస్తోందని వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు గురుమూర్తి, రాజా, శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాప్పల్లి పంచాయితీలో వైనీడ్ ఏపి జగన్ కార్యక్రమం



రామసముద్రం, నవంబర్ 28 ప్రభాతవార్త : మండలంలోని కాప్పల్లె పంచాయితీలో మంగళవారం వైనీడ్ ఏపి జగన్ కార్యక్రమం ఎంపిపి కుసుమకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో అందిరికి సంక్షేమ పథకాలన్నీ అందేవిధంగా పాలన కొనసాగించాలని తెలిపారు. అర్హత కలిగినపేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, నందరెడ్డి, బిసినాయకులు గెవన్న, రాధరెడ్డి, సుధాకర్‌రాజు, ఎస్ఐ చంద్రశేఖర్, ఎంపిటిసి విశ్వనాథ్‌రెడ్డి, విఆర్‌ఓ శేఖర్, నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలరెడ్డిపల్లెలో వికసిత్ బారత్ సంకల్పయాత్ర



రామసముద్రం, నవంబర్ 28 ప్రభాతవార్త : రామసముద్రం మండలంలోని పెద్దనకురపల్లె పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి ఆధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. కళ్యాణయోజన, గ్రామ వికాస్ చే ఇంటింటికి కొళాయి కనెక్షన్, ఉచిత గ్యాస్ కనెక్షన్, పిఎం క్రిడిట్ కార్డు పోస్టుఆఫీస్ ద్వారా బెనిపిట్ సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిసిల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే



కురబలకోట, నవంబర్ 28 ప్రభాతవార్త : బిసిల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలేని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. మంగళవారం జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి సందర్భంగా తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల కోసం ఆయన ఎన్నో ఉద్యమాలుచేసి హక్కుల కోసం పోరాడిన మహనీయులని కొనియాడారు. మొదట ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మోహన్‌రెడ్డి, అయూబ్, ఆలంపల్లి, శంకర్‌రెడ్డి, బొగ్గుభాస్కర్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం

## వై నీడ్ ఎపి జగన్ కార్యక్రమంలో ఉమామహేశ్వర్‌రెడ్డి



చిట్వేలి, నవంబరు 28 ప్రభాతవార్త ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తూ రాష్ట్రంలోని అర్హులందరికి సంక్షేమాన్ని అందిస్తూ ఇతర రాష్ట్రాలకు ప్రేరణగా నిలుస్తున్న సిఎం జగన్‌తోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంక్షేమం సాధ్యమవుతుందని చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఎపి కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు మెంబర్ మలిశెట్టి వెంకటరమణతో కలిసి చిట్వేలి సచివాలయం-2 పరిధిలో 'ఆంధ్ర రాష్ట్రానికి జగన్ అవసరమేంటి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో లేని సంక్షేమం, ఇచ్చిన మాటకు కట్టుబడి పరిపాలన, అన్ని రంగాల్లో అభివృద్ధి సిఎం జగన్ ట్రేడ్ మార్క్‌గా నిలిచారని అన్నారు. అందుకుతున్న సంక్షేమాలన్నీ అలాగే కొనసాగాలంటే తిరిగి జగన్ సిఎం కావాలని వారు అభిప్రాయపడ్డారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక విజయం అందించాలని ప్రజలను కోరారు. సచివాలయ పరిధిలో చేకూరిన సంక్షేమ జాబితాను ప్రకటిస్తూ, నాయకులతో కలిసి వైసిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండారు గుండయ్య, తోట శ్రీను, కోఆప్షన్ మెంబర్ అన్సర్‌బాషా, హాజరత్‌రెడ్డి, నవీన్, మణి, మధు, బసిరెడ్డి రమణారెడ్డి, సుబ్బరాయుడు, ఇఒపిఆర్‌డి శివకుమార్, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, బూత్‌కన్వీనర్‌లు, వాలంటీర్‌లు, గృహసారథులు, సంక్షేమ కన్వీనర్‌లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హంద్రీ-నీవా జలాలు బాహుదా ప్రాజెక్టుకు తరలించాలి

## టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్



మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : హంద్రీ-నీవా కాలువలో వస్తున్న క్రిష్ణాజలాలు చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్, బాహుదా ప్రాజెక్టుకు తరలించాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల పట్టణ, రూరల్ మండలాల ప్రజలు వచ్చే వేసవిలో నీటి ఎద్దడితో ఇబ్బందులుపడే అవకాశం ఉందని ప్రస్తుతం హంద్రీ-నీవా కాలువ ద్వారా వస్తున్న క్రిష్ణాజలాలు ఈ రెండు ట్యాంకులకు నింపాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మదనపల్లె సమ్మర్‌స్టోరేజ్‌కు నీరు ఇచ్చారని ఆ తరువాత వైకాపా ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. అసంపూర్తిగా ఉన్న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును పూర్తి చేయడంలో అధికారులు, ప్రభుత్వం వైఫల్యం చెందారన్నారు. ఎమ్మెల్యే, ఎంపి చొరవ చూపి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు పనులు పూర్తి చేసి హంద్రీ-నీవా జలాలు నింపాలన్నారు. సమ్మర్‌స్టోరేజ్ ఓవరహెడ్ ట్యాంకు పనులు కూడా చేపట్టాలన్నారు. ఈ కారక్రమంలో టిడిపి మాజీ మండలాధ్యక్షులు, రాజన్న, నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని ప్రవేశపెట్టిన 18 పథకాలు ప్రజల్లోకిజయప్రకాష్‌నారాయణవర్మ

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 28 ప్రభాతవార్త దేశ ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన 18 పథకాలను రైల్వేకోడూరు నియోజకవర్గంలో అని న్న ప్రాంతాలకు ప్రచారంగా సాగిస్తామని కిసాన్‌మోర్చ అధ్యక్షులు జయప్రకాష్‌నారాయణవర్మ అన్నారు. మంగళవారం వెంకటరెడ్డిపల్లెలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నిరుపేద ప్రజలకు నూతనంగా ఏర్పాటు చేసిన పథకాలను పూర్తిస్థాయిలో వెలుగులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు వాకచర్ల సుబ్బారావు, మాజీ హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ జోగినేని సుబ్బారావు, జిల్లా కార్యదర్శి గడికోట సోమశేఖర్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి గడికోట సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## 3న వికలాంగుల దినోత్సవం

మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : డిసెంబర్ 3న చెవిటి, మూగ సంఘం ఆధ్వర్యంలో చిత్తూరుబస్టాండు కూరగాయాల మార్కెట్ మిద్దిపైన ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా జరుపుకోనున్నట్లు చెవిటి,మూగ సంఘం అధ్యక్షులు భాగ్యలక్ష్మీ ఓ ప్రకటనలో తెలిపారు. అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఉదయం 9గంటలకు విచ్చేయాలని కోరారు. భోజన వసతి కల్పించడం జరిగిందని తెలిపారు.

## 18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు ఓటుపై అవగాహన ఉండాలితహశిల్దారు రామ్మోహన్

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 28 ప్రభాతవార్త 18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు తప్పక ఓటు నమోదు కార్యక్రమానికి విచ్చేసి ఓటు నమోదు చేసుకోవాలని రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్ అన్నారు. మంగళవారం స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న సర్వసభ్య ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటు నమోదు కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భారత ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకుని తప్పక విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, డిటి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో దివ్యాంగులకు ట్రైసైకిల్స్ పంపిణి

మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : పట్టణ సమీపంలోని అమ్మచెరువు మిట్ట నందు ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను పంపిణీ చేశారు. వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి నలుగురు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురు దివ్యాంగులకు ఉచితంగా ట్రైసైకిళ్ళు అందజేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాలోని నలుగురికి ఈ ట్రైసైకిళ్ళు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

# రాజంపేట యుటిఎఫ్ మండల కమిటీ ఏర్పాటు

రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త యుటిఎఫ్ రాజంపేట మండల కమిటీ ఎన్నిక స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో మంగళవారం జరిగింది. జిల్లా అధ్యక్షుడు బి.హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షులుగా పి.లక్ష్మీనరసింహవరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శిగా జి.నాగేంద్ర, కోశాధికారి కె.శివయ్య, గౌరవాధ్యక్షునిగా కె.పాపయ్య, ఉపాధ్యక్షునిగా పి.రవిచంద్రప్రసాద్, మహిళా కమిటి ఉపాధ్యక్షులుగా బి.సుమలత, సిపిఎస్ మండల కన్వీనర్‌గా కె.శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా డి.చెంగల్‌రాజు, ఎం.నాగేశ్వర్‌గౌడ్, టి.వెంకటసుబ్బయ్య, పి.మంజులవాణి, పి.శివయ్య, పి.కవిత, పి.హరినాథ్‌లను ఎను న్నకున్నారు.

# పూలేకి ఘన నివాళి

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 28, ప్రభాతవార్త: మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు-మైదుకూరు రోడ్డులోని ఆర్టీసీ బస్టాండు వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర స్టేట్ డైరెక్టర్ ఉప్పర మురళీ, స్టేట్ నగర సంగం కార్యనిర్వాహక కార్యదర్శి యానిక సుబ్బారావు, కడప జిల్లా నగర ప్రెసిడెంట్ మజ్జారి వీరమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో బచ్చు పద్మావతమ్మ మృతి

## :నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య నాయకులు



బద్వేలుఅర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త : ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు సురేష్ బాబు తల్లి బచ్చు పద్మావతమ్మ (71) గుండెపోటుతో మృతి చెందింది. వివరాలలోకెళిత మృతురాలు పద్మావతమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూగుండెపోటుతో మృతి చెందింది. మృతిరాలికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. విషయం తెలుసుకున్న ఆర్యవైశ్యవర్తకసంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్. ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ, యోగివేమన యూనివర్శిటి ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, హాజరత్ , ఆవోపా సెక్రటరీ శ్రీధర్, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి , సుంకు రామక్రిష్ణ, సునీల్‌కుమార్, వార్డు ఇన్‌చార్జి ఖాజావల్లితో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మృతురాలి భౌతిక కాయానికి నివాళులర్పించారు. మంచితనానికి మారుపేరుగా నిలిచి పలువురిలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం

కురబలకోట, నవంబర్ 28 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంగళ్ళు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి అన్నారు. మంగళవారం దాదంవారిపల్లె, పిచ్చలవాండ్లపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎంఅవాస్‌యోజన,పిఎంపోషణ అభియాన్, నాలో పర్టిలైజర్స్, జలజీవన్‌మిషన్, జీవనజ్యోతి భీమాయోజన, ఎంపి ఉజ్వల యోజన తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, అబ్దుషుకూర్, గ్రామ సెక్రటరీ, రామప్పనాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. హెల్త్‌క్యాంపు నిర్వహించారు.

# సమస్యల పరిష్కారంకు ఆత్మహత్యలు సరికాదు



కురబలకోట, నవంబర్ 28 ప్రభాతవార్త : ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని ముఖ్య అతిధి డాక్టర్లు వై.శ్రీధర్‌రెడ్డి, సుజయ్‌లు అన్నారు. మంగళవారం మిట్స్ కళాశాలలో మిట్స్, ఎంఎస్ఆర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఆర్ క్లబ్ వివిధ స్కిట్‌లతో ఆత్మహత్య చేసుకోవడం తప్పని వివరించారు. డాక్టర్ శ్రీదర్‌రెడ్డి మాట్లాడుతూ ఓడిపోవడం తప్పుకాదని, అది విజయానికి ఓ మెట్టు అని విద్యార్థులు దీనిని గ్రహించాలన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టుగా పరుగులు తీయలేక, ఆర్థిక,మానిసిక వంటి కారణాలతో తనువు చాలిస్తున్నారన్నారు. దీంతో మీ మీద పెట్టుకొన్న ఎన్నో ఆశయాలు వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ సీనియర్ మేనేజర్ విజయశ్రీ, ఎంఎస్ఆర్ క్లబ్ షాహీద్‌అహ్మద్, విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు ర్యాలీని విజయవంతం చేయండి ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకునే కార్యక్రమంపై బుధవారం ఉదయం పట్టణంలో చేపట్టే ర్యాలీని విజయవంతం చేయాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. మంగ ళ ‍ ఎ ా ం ‍ ం సబ్‌కలెక్టరేట్‌కార్యాలయంలో ఓటరు జాబితాపై రాజకీయ నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్నా బిఎల్‌ఓల దృష్టికి తీసుకువచ్చి వెంటనే జాబితాలో చేర్చాలన్నారు. డిసెంబర్ 2, 3న నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బిఎల్‌ఓలు అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్లు జాబితాలో పేర్లు చూసుకొని మార్పులు, చేర్పులకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ఓటర్ నమోదుపై జరిగే ర్యాలీలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొని యువతి, యువకులకు అవగాహన కల్పించాలన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి బెంగుళూరు బస్టాండు, మల్లికార్జున సర్కిల్, ఆర్టీసి బస్టాండు వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ ప్రమీల, వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, బిజెపి మదుసూదన్, ఆమ్ ఆద్మీ క్రిష్ణమూర్తి, టిడిపి సుధాకర్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# బిసిల ఆశాజ్యోతి మహాత్మజ్యోతిరావుపూలే



మదనపల్లె, నవంబర్ 28 ప్రభాతవార్త : సామాజిక అసమానతుల మీద అలుపెరగని పోరాటం చేసిన బిసిల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే అని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు పి.సురేంద్రయాదవ్, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరిలు అన్నారు. బిసిల వెలుగు జ్యోతి అయిన మహాత్మ పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, గుత్తికొండ త్యాగరాజు, రాటకొండ మధుబాబు, పూల మురళి, లక్ష్మీన్న, మోహన్‌రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ



బద్వేలు, నవంబరు 28 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్‌సీఎం ప్రాథమికోన్నత పాఠశాల, మరియు నందిపల్లె లోని సెయింట్ మేరిస్ ఇంగ్లీ షమీడియం పాఠశాలలోని బాల, బాలికలకు పోరుమమిళ్లకు చెందిన ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ సంస్థవ్యవస్థాపకులు డాక్టర గీతా, తోమాస్‌రెడ్డి దంపతులు దుస్తులను పంఫిణీ చేశారు. 335 మంది విద్యార్థులకు క్రిస్మస్ మరియు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు రెవరెండ్ ఫాధర్ బాలరాజు,ఫాదర్‌సునీల్,సిస్టర్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులను ఆదుకోవాలి

## - తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, నవంబరు 28, ప్రభాతవార్త: జమ్మలమడుగు నియోజకవర్గం పెద్దముడియం మండల పరిధిలోని సుద్దపల్లె, జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె, ఉప్పలూరు గ్రామ రైతులు పొలాలకు కేసీ కెనాల్ నీరు రాక పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులను ఆదుకోవాలని జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, ఇంజినీరు రమణ, లస్కర్ ఓబులేసు, పెద్దముడియం మండలం రైతులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జంగాలపల్లె, జె.కొట్టాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, నవంబరు 28, ప్రభాతవార్త: పెద్దముడియం మండలం జంగాలపల్లె, జె.కొట్టాలపల్లె గ్రామాల్లో మంగళవారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పెద్దముడియం మండలం తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

WANTED
DIPLAMA E.E.E: OC, OBC, BC-D For the Post of High Skilled Contract Labour and ITI Electrician BC-B(W) for the Post of Skilled Contract Labour, and 10th Pass: BC-D(W), for the Post of Un-Skilled Contract Labour.
M/S SN CONSTRUCTIONS
Contract:
9985867887

## తెలుగుదేశం హయాంలోనే యువతకు పెద్దపీట

## టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు



రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త
తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే యువత కోసం పెద్దపీట వేసి పలు పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌ఎస్ రోడ్డులోని తన కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో 'విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో' పోస్టర్లను జగన్‌రాజు ఆవిష్కరించారు. నేటి యువత తొలి ఓటుతో విద్యావ్యవస్థ పతనానికి కారణమైన సిఎంకు జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. డిసెంబరు 7న విద్యార్థులకు హామీలు ఇచ్చి మోసం చేసిన సిఎంపై పోలీసుస్టేషన్‌లో రాష్ట్రవ్యాప్త కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జగన్ సిఎం అయ్యాక విద్యార్థులే ఎక్కువ నష్టపోయారని ఆరోపించారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక 120 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అమ్మఒడి పథకం కింద ప్రతి సంవత్సరం 15 వేలు ఇస్తామని చెప్పి 13 వేలకే కుదించి మోసం చేశారని పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలకు రంగులు కొట్టి 3 వేల కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రమణ్యంనాయుడు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేంద్ర, రైల్వేకోడూరు టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు వి.శివకుమార్, సోహైల్, సాయిహేమంత్, సుభాన్, దినేష్, వంశీకృష్ణ, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శం

## :ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలుఅర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త : సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ, యోగి వేమన యూనివర్సిటీ ఈసీమెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, బీసీ సంక్షేమ సంఘం బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌కుమార్ రాజు, బంగారు శ్రీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాల స్వామి, కన్వీనర్ యద్దారెడ్డిలు అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని వారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు గురుమూర్తి, కౌన్సిలర్ సత్యనారాయణ, పంగా చెన్నక్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రమణ యాదవ్, ఎస్‌ఎ. సత్తార్, అన్వర్ బాష రెడ్డెయ్య, నారాయణ చెన్నయ్య, మునెయ్య, రిటైర్డ్ ఎంప్లాయ్ రంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటికి మణిహారంగా నగరవాన్ని తీర్చిదిద్దాలి

## - కలెక్టర్ గిరీష పీఎస్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి, నవంబరు 28, ప్రభాతవార్త: రాయచోటికి మణిహారంగా సుందర్శకులకు ఆహ్లాదకరం, ఆరోగ్యం అందించేలా నగరవనం నిర్మాణాలు అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలు సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నగరవనం పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, మున్సిపల్ కమిషనర్ రంగ ప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ జయపాల్‌రెడ్డి, ఫారెస్ట్ పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరువు రైతులను ఆదుకుంటాం- ఆర్‌జేడీ చంద్రా నాయక్



రామాపురం, నవంబరు 28, ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసి వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయి నష్టపోతున్న రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నమయ్య జిల్లా జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ చంద్రానాయక్ అన్నారు. మండలంలోని గోపగుడిపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం సాయంత్రం కరువు రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జయరాణి, ఎంపీఈవోలు బండారు శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీని అత్యదిక మెజార్టీతో గెలిపిస్తాం

## – అమీర్‌బాబు, లక్ష్మిరెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి



కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: కడప నియోజకవర్గంలో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆ పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, సింగిల్ విండ్ మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం 31వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ అరచకాలను వివరించారు. పెరుగుతున్న ధరలు, కష్టాలను వివరించి గత ప్రభుత్వంలో తెదేపా అమలు చేసిన పథకాలను వివరించారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్రష మాలమహానాడు

## 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదానం..

కడప వైద్యవిభాగం, నవంబరు 28, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర మాల మహానాడు 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్ర మాల మహానాడు ప్రెసిడెంట్ విజయశేఖర్ ఆదేశాల మేరకు మంగళవారం సి.కె.దిన్నె మండలం ఆజాద్‌నగర్‌లోని బృందా వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఏపీ రాష్ట్ర ప్రెసిడెంట్ విజయశేఖర్ వర్గం ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మణి, మైనార్టీ అధ్యక్షులు మస్తాన్, బృందా వృద్ధాశ్రమం ఫౌండర్ బాలసుబ్బయ్య, సుబ్రమణ్యం, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శం సీఎం జగన్- ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 28, ప్రభాతవార్త: అభివృద్ధి, సంక్షేమంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శమని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబా బత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు.ఎమ్మెల్యేశ్రీకాంత్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె 2 గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమానికి వవారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు, జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సచివాలయ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, వ్యవసాయవాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ గఫార్ సాబ్ మృతి

రాయచోటి రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త: ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ రాయచోటి పట్టణ మైనార్టీ సీనియర్ నేత హాజీ అబ్దుల్ గఫార్ సాహెబ్ మంగళవారం ఆకస్మిక మృతి చెందారు. రాయచోటి పట్టణానికి చెందిన సీనియర్ మైనార్టీ నేత గఫార్ సాహెబ్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతు వైఎస్ఆర్ కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండవాడు. ఆయన మృతి పట్ల నాయకులు సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, టీడీపీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, పలువురు నేతలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## లోకాయుక్తకు పిర్యాదు చేసిన బిపి ప్రతాప్ రెడ్డి

మైదుకూరు నవంబర్ 28, ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ ఏపీఎస్ ఆర్టీసీ, రవాణా శాఖ, జాతీయ రహదారులశాఖ ఆర్వోలపైన మైదుకూరు బీజేపీ సీనియర్ నాయకుడు బి.పి. ప్రతాప్ రెడ్డి పిర్యాదు చేశారు, జాతీయ రహదారులలో పాదచారులు తిరగకూడదు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ దానిని అమలు చేయకుండా దానికి వ్యతిరేకంగా పై మూడు శాఖల అదికారులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. అలాగే మైదుకూరు టౌన్ లోనికి బస్సులు రాకుండా జాతీయ రహదారిలో అడ్డగోలుగా ప్రయాణికులను రాత్రనక పగులనక రాత్రిపూట దించు తున్నారని అన్నారు, జాతీయ రహదారి 67,40 లను సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చెయ్యాలని ఫిర్యాదు చెశారు.

## ఆన్లైన్ వ్యాపారాలనుఅరికట్టెందుకు మన ఊరు –మన దుకాణం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 28 ప్రభాత వార్త : నేటి వ్యాపార పరిస్థితుల రీత్యా స్థానిక వ్యాపారస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఒక మంచి కార్యక్రమానికి ది ప్రొద్దుటూరు ఆర్య వైశ్య యువజన సమాఖ్య శ్రీకారం చుట్టింది. మన ఊరు – మన దుకాణం అనే పేరుతో వ్యాపారస్థులందరిది ఒకే కులము అనే నినాదముతో అధ్యక్షుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో బాగాంగా అధ్యక్షుడు గాజులపల్లె అభినయ్, కార్యదర్శి తల్లం సందీప్ లు ఆన్లైన్ షాపింగ్ ని వీలున్నంత వరకు తగ్గించి, స్థానిక వ్యాపారాలను – వ్యాపారస్తులను ఎక్కువగా ప్రోత్సహించవలసిందిగా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. అదే మేరకు ప్రతీ స్థానిక దుకాణాలకు మన జనం – మన బలం, మన ఊరు – మన దుకాణం అని ఒక స్టికర్ ని రూపొందించారు.మనం బాగుంటే మన ఊరు బాగుంటుంది, మరి మనమూ బాగుండాలి అంటే మన వ్యాపారాలు కూడా బాగుండాలి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసికెళ్తున్నారు.ఇది ఇలా ఉండగా సోషల్ మీడియా లో ఇప్పటికే ఈ కార్యక్రమానికి అటు వ్యాపార్ళుల నుంచి ఇటు ప్రజల నుంచి మంచి ఆదరణ మరియు ప్రతిస్పందన లభించిందన్నారు.

## వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం.



మైదుకూరు నవంబర్ 28, ప్రభాత వార్త.
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో పేదల జీవితాలల్లో వెలుగులు నెలకొన్నాయని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పేర్కొన్నారు. మంగళవారం మైదుకూరు పురపాలక పరిధిలోని నంద్యాల రోడ్డు సీతారామాంజనేయ నగర్ 11వ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి అనే సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ,మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి, రవి, భూమిరెడ్డి సుబ్బరాయుడు,వేపరాలసుబ్బారావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే



ప్రొద్దుటూరు నవంబర్ 28 ప్రభాతవార్త
బడుగు బలహీన అన్నగారిన వర్గాల అభివృద్ధికై అహర్నిశలు కృషిచేసిన బొమ్మ గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు చిప్పగిరి ప్రసాద్ కొనియాడారు. మంగళవారం శ్రమహత్మ జ్యోతి రావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ నందు నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళల విద్య కోసం వినలేని కృషి చేశారని చిప్పగిరి ప్రసాద్ కొనియాడారు. అలాంటి మహనీయుని సంస్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై యనమల సిద్ధార్థ యాదవ్ , వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే



ప్రొద్దుటూరు నవంబర్ 28 ప్రభాతవార్త
సమాజంలోని దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త , బాలికల విద్యకోసం పాఠశాలలు స్థాపించిన నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతీరావ్ పూలే బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు కొనియాడారు. మంగళవారం జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమాజంలో అసమానతలు తొలగించడానికి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు చెన్నై మోహన్ కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి బిజెపి నాయకులు సుధాకర్ రాజు పరమేశ్వరరావు శివ నాగిరెడ్డి చలపతిరావు, ఇటుకల నరసింహ ప్రకాష్ పాల్గొన్నారు.

## బెనర్జీపై దాడి కేసులోని నిందితులను

## నిష్పక్షపాతంగా విచారించాలి

### టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 28 ప్రభాతవార్త
టిడిపి నేత నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడైన బెనర్జీ హత్యాయత్నం కేసులోని నిందితులైన భరత్ రెడ్డి ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి లను అధికార పక్షం నాయకుల ఒత్తిడి కి లోనుకాకుండా నిష్పక్షపాతంగా పోలీసులు విచారించాలని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రాత్రి నిందితులు భరత్ రెడ్డి ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డిని పోలీసులు అదుపులో కి తీసుకున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లోను కాకుండా జరిగిన ఘటన యాదృచ్ఛికంగా నా లేదా ప్రణాళిక ప్రకారం జరిగిందా అనే దాన్ని మీకు తీర్చాలన్నారు జరిగిన సంఘటనలో బెనర్జీ అనే వ్యక్తి భరత్ రెడ్డి పై కత్తితో దాడి చేయబోతే నిలువరించే ప్రయత్నంలో భరత్ రెడ్డి కత్తిని లాగేసుకున్న నేపథ్యంలో భరత్ రెడ్డి కి పెద్ద గాయాలయ్యాయి అన్నారు. వీరిద్దరి ఘర్షణను అడ్డుకునే ప్రయత్నంలో ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డికి కూడా రక్త గాయాలు మరియు ఒక చేయి విరిగినట్లు అతని బంధువుల ద్వారా తెలిసిందన్నారు. జరిగిన సంఘటనపై సమగ్రమైన చట్ట పరిధిలో విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు వర్ధంతి పార్టీ నాయకులను పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బందులకు గురిచేయడంలో ఎమ్మెల్యే బెనర్జీ అనే వ్యక్తి పట్టణంలో వ్యాపారులను ఎంతోమందిని బెదిరించినట్లు సమాచారం ఉందన్నారు. జరిగిన సంఘటనలో తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా తనపై అక్రమ కేసులు బనాయించడం బాధాకరమన్నారు కేవలం యాదృచ్ఛికంగానే జరిగిన సంఘటనగా ఆయన అభివర్ణించారు. నందం సుబ్బయ్య హత్య కేసులోనూ బెనర్జీ పై దాడి కేసులోనూ ఎమ్మెల్యే సహకరిస్తే సిబిఐ విచారణ కు సిద్ధమని సవాల్ విసిరారు.

## గీతాశ్రమంలో కోటి దీపోత్సవం



పొద్దుటూరు నవంబర్ 27
స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శివ దర్శనానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాదరెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో బాగా స్వాములయ్యారు.పూర్ణకుంభ స్వాగతం, పరమశివుని పల్లకి ఊరేగింపు, జ్యోతి ప్రజ్వలన, వైదిక మంత్ర పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, లింగాభిషేకం, అష్టోత్తర శత నామావళి మరియు బిల్వార్చన, మాతాజీ వారిచే ప్రవచనం, సప్తహారతులు, మహానీరాజనం, జ్వాలా తోరణం, కోటి దీపోత్సవం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవా దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో శంకర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు..

## ముక్తిరామలింగేశ్వర ఆలయంలో విశేష పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త : శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా ఉదయం రెండు గంటల నుండి మూల విరాట్ లకు విశేషమైన అభిషేకములు మరియు హెూమాలు నిర్వహించి, రాత్రి మేళ తాళాల మధ్య శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తుల గ్రామోత్సవం వైభవముగా జరిగినది రాత్రి దేవస్థానం నందు బుర్రకథ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పల్లేటి శంకర్ రెడ్డి కార్య నిర్వహణాధికారి బివి నర్సయ్య, ధర్మకర్తల మండల సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## శివాలయంలో రుద్రాభిషేకం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త: స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస పౌర్ణమి, సోమవారం సందర్భంగా ప్రాతః కాలము నుండే స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, ఉదయ ఐదు గంటలకు విశేషముగా గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమములు దేవా లయంలో కేదార నోములు, కార్తీక దీపాల సేవ చాలా ఘనంగా జరిగాయి ఈ కార్య క్రమంలో ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురాంరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు, వేద పాఠశాల గురువు వారి శిష్య బృందంతో అద్భుతంగా కార్యక్రమాలు పూర్తి చేశారు.

## రోగులకు పండ్లు పంపిణీ



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 28 ప్రభాత వార్త : ఏపీ రాష్ట్ర మాల మహానాడు విజయ శేఖర్ వర్గం 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ నందు మంగళవారం రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తమాసు రాబట్టు,జిల్లా ఉపాధ్యక్షులు పందిటి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు ఆకుమల పురుషోత్తం, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు జేష్ఠది పవన్,కల్లూరు సుధాకర్,రాము, నరసింహ పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నుంచి ప్రజలను కాపాడండి



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 28 ప్రభాత వార్త : పట్టణంలో కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని ఎంపీజే ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించారు.ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష మాట్లాడుతూ స్థానిక వైఎంఆర్ కాలనీలోనిపోయే ప్రజలతో నిత్యం ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుందని అదే సమయంలో ఈ ప్రాంతంలో కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి జనాలను కరుస్తున్నాయని మహిళలు, చిన్నారులు, వృద్ధులు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున తక్షణమే చర్యలు తీసుకుని కుక్కల బెడద నుంచిప్రజలనుకాపాడాలనికోరారు.ఈకార్యక్రమంలో సెక్రటరీ రవి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు కొనసాగాలంటే జగన్ కే సాధ్యం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 28 ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ భవిష్యత్తులో కొనసాగాలంటే సీఎం జగన్ కే సాధ్యమని తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం సాయంత్రం 6వ వార్డు డ్రైవర్ కొట్టాల లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులతో పాఠశాలల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించే దిశగా వైద్య విధానాన్ని మెరుగుపరచడం లాంటి పథకాలు ప్రవేశపెట్టారున్నారు భవిష్యత్తులో ఈ పథకాలన్నీ కొనసాగాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తిరిగి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని తెలిపారు అనంతరం కూడలిలో ఏర్పాటుచేసిన వైసిపి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆరో వార్డు కౌన్సిలర్ వై జయంతి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషా రెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు కోనేటి సునంద కౌన్సిలర్ కమల్ భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ స్థానిక వైసిపి నాయకులు పంద్రా సురేష్ పంగా సురేష్ యాదవ్ ఏపీ ఎమ్మార్పీఎస్ సుధాకర్ మాదిగ డ్రైవర్ కొట్టాల సుబ్బరాయుడు మరియు వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలోతెదేపా జెండా రెపరెపలాడిద్దాం..

### - మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్



బి.కొత్తకోట, నవంబరు 28, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె నియోజకవర్గంలో అవినీతి, అరాచక పాలనను సాగనంపి తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా, జనసేన పార్టీల సమిష్టి కృషితో తెదేపా జెండా రెపరెపలాడించాలని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ సీఎం చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోట బెంగళూరు రోడ్డులోని షాదీమహల్‌లో ఇరు పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.శంకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పాలన అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని రాబోయే రోజుల్లో తెదేపా, జనసేన పార్టీల సమన్వయంతో రాష్ట్రంలో ప్రజా రంజక పాలన రావడం ఖాయమన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెదేపా జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రతి గ్రామంలో వైకాపా అరాచక పాలనపై అవగాహన కల్పించాలని అదే విధంగా చంద్రబాబునాయుడు గతంలో చేసిన అభివృద్ధి పనులు, నూతన మేనిఫెస్టోలోని మహిళా, రైతు, కార్మిక, విద్యార్థి, నిరుద్యోగుల సంక్షేమ కార్యక్రమాలను విషదీకరించాలని సూచించారు. జనసేన పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, ప్రశ్నిస్తే ప్రత్యర్థులపై కేసులు పెట్టడం వేధించడం పరిపాటిగా మారిందని అన్నీ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైకాపాను బంగాళాఖాతంలో వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు గురువారెడ్డి, జనసేన నాయకులు అమర్, నారాయణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మస్తాన్, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, షమీవుల్లా, సుభాషిని, సాయినాథ్, మధు, ఆనందరెడ్డి, పాలగిరి సిద్ధ, రెడ్డప్పరెడ్డి, వెంకటరమణ, శ్రీనాథ్‌రెడ్డి, , హరినాథ్, తమకం శ్రీనివాసులు, నియోజకవర్గంలోని మండల ఇరుపార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు, ఇతర అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు

## మహాత్మ జ్యోతిరావు పూలే

133వ వర్ధంతి సందర్భంగా బీసీ నేతల ఘనమైన నివాళి



ప్రొద్దుటూరు నవంబర్ 28 ప్రభాతవార్త
సమాజంలోని బడుగు బలహీన అన్నగారిన వర్గాల అభివృద్ధికై అహర్నిశలు శ్రమించిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ కొనియాడారు మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు.